# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 03 సెప్టెంబర్ 2025




ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## హనుమద్ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీ రంగ నాథుడు

పులివెందుల, సెప్టెంబరు 2, ప్రభాత వార్త :

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారు హనుమద్ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు .శ్రీదేవి భూదేవి సమేత అయిన శ్రీ రంగనాథ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లె కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు నాగఫణి, రాజసింహాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్ కు అభిషేకాలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ,ఈవో కొట్టే వెంకటరమణ ,ఆలయ ధర్మకర్తలు, భక్తులు, ఉభయదారులు పాల్గొన్నారు.



# పరిశ్రమదారులకు అండగా ఉంటాం

**మహిళలు, పురుషులు సమానమని నమ్మే పార్టీ, ప్రభుత్వం..**

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం**

**ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ సమాజం బాగుపడుతుంది**

**కొప్పర్తికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత నాది**

**టెక్సానా మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ప్రారంభం**

**అనంతరం మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి లోకేష్**



పెండ్లిమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

మహిళలు, పురుషులు సమానమని నమ్మే పార్టీ, ప్రభుత్వం ఎన్డీయే, తెలుగుదేశం అని, మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ ప్రారంభం అనంతరం అక్కడ పనిచేసే మహిళా సిబ్బందితో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడ ఎంతమందికి ఇది మొదటి ఉద్యోగం, రెండోది, మూడోదో చేతులు పైకి ఎత్తాలి. నా తొలి ఉద్యోగం బాగా గుర్తుంది. ఎండాకాలం సెలవుల్లో మూడు నెలలు పనిచేయాలని బాబు గారు చెప్పారు. ఇంటికి రానివ్వలేదు. అమెరికాలో జీఈ క్యాపిటల్ కంపెనీలో పనిచేశా. నా మొదటి బాస్ పేరు జాక్ అని కూడా గుర్తింది. జీవితంలో ఒకటి సాధించామని, సొంత కాళ్లపై నిలబడగలనని అప్పుడు అనిపించింది. పాదయాత్రలో 226 రోజులు పాటు 3,132 కి.మీలు నడిచా. చాలా మందిని కలిశా. ఎక్కడికి వెళ్లినా మాకు ఉద్యోగాలు కల్పించాలని అడిగారు. బాబు సూపర్ సిక్స్ లో మేం ఇచ్చిన తొలి హామీ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన. దీపం, తల్లికివందనం, స్త్రీ శక్తి లాంటి హామీలు ఇచ్చాం. గంగాధర నెల్లూరులో నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ తల్లిని కలిశాను. తన భర్త తాగుడుకు బానిసై చనిపోయాడని, బజ్జీ కొట్టు నడుపుకుంటూ తన ఇద్దరు కుమారులను చదివించానని చెప్పారు. తమ కుమారులకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని.. ఏమీ వద్దని ఆమె చెప్పారు. కియా ఫ్యాక్టరీ వద్ద ఫోటో దిగేందుకు వెళ్తుండగా ఓ చెల్లి వచ్చి నన్ను కలిసింది. కియా అనుబంధ విభాగాల్లో ఉద్యోగం చేస్తున్నానని, ఇప్పుడు తనకు నెలకు రూ.40వేల జీతం వస్తోందని చెప్పారు. గతంలో గృహిణిగా ఉండగా.. ప్రస్తుతం కుటుంబాన్ని తానే పోషిస్తున్నాని చెల్లి గర్వంగా చెప్పారు. చంద్రబాబు గారికి కృతజ్ఞతలు చెప్పాలని ఆమె కోరారు.

### పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మీ పిల్లలను కూడా చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. తల్లికి వందనం కూడా నా శాఖ కిందే వస్తుంది. ఉచిత బస్సులో ప్రయాణం చేసే వారు చేతులెత్తాలి. తల్లిని గౌరవించాలని చంద్రబాబు గారు చెప్తుంటారు. తల్లిని అవమానిస్తే ఎంత బాధపడతారో నేను చూశాను. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. కోలుకునేందుకు మూడు నెలల సమయం పట్టింది. మహిళలను గౌరవించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో తల్లి కాళ్లకు నమస్కారం పెట్టే కార్యక్రమాన్ని తీసుకువచ్చాం. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ సమాజం బాగుపడుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ దగ్గర నుంచి చంద్రబాబు వరకు మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు, ఆస్తిలో సమానహక్కు, మహిళలకు తిరుపతిలో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసింది తెలుగుదేశం, ఎన్టీఆర్ గారు. మహిళలు సొంత కాళ్లపై నిలబడాలనేది మా లక్ష్యం. మిమ్మల్నందరినీ చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. 90 శాతం మందికి ఇది మొదటి ఉద్యోగం. శిక్షణ కూడా ఇచ్చారు. ఇక్కడ పని మానేయవద్దు. ఇంకా పరిశ్రమలు తీసుకువస్తాం. ఇదే కొప్పర్తికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత నాది. భరత్, నేను కలిసి కట్టుగా పనిచేసి పరిశ్రమలు తీసుకువస్తాం. 50శాతం ఎమ్మెల్యేలు మొదటిసారి గెలిచిన వారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. మాలో కసి ఉంది. రాష్ట్రాన్ని నెం.1 గా చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. మీరు మొదలుపెట్టిన ప్రయాణం ఆగకూడదు. బాగా పనిచేయాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకోసం కష్టపడాలి. రాబోయే రోజుల్లో మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. పరిశ్రమదారులకు అండగా ఉంటాంకంపెనీ యాజమాన్యానికి కూడా ఏపీ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు అన్ని విధాల అండగా ఉంటాం. ఏపీ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నా. ఏ సమస్య ఉన్నా మెసేజ్ దూరంలో ఉంటానని చెప్పారు. అనంతరం మహిళా సిబ్బందితో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, బీసీ సంక్షేమ, చేనేత జౌళ్ల శాఖ మంత్రి ఎస్.సవిత, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డి, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





## సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్

**స్వగ్రామం ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



చిన్నమండెం సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

మంగళవారం రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లిలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.అలాగే ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు.

### వచ్చే ఎన్నికల్లో తెదేపానీ

# బంగాళాఖాతంలో కలిపేస్తాం

**ప్రజల ఓటు హక్కును కాల రాసిన టీడీపీ**

**పోలీసుల అండతో కూటమి ప్రభుత్వ అరాచకాలు**

**ఏడాది పాలనలోనే ప్రజల్లో పెరిగిన అసంతృప్తి**

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**



పులివెందుల, సెప్టెంబరు 2, ప్రభాత వార్త:

అరాచకాలకు దౌర్జన్యాలకు అన్యాయం చేయాలని చూస్తే వచ్చే ఎన్నికల్లో దేవుడు ప్రజలు ,టిడిపిని బంగాళాఖా తంలో కలిపేస్తారనీ వచ్చేఎన్నికల్లో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిపే ధైర్యం టీడీపీ కి లేదు అని పోలీసుల అండ తో కూటమి ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందని వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల రెండో రోజు పర్యటన లో భాగంగా ఉదయం ఇడుపులపాయకు రోడ్డు మార్గాన బయలుదేరీ వెళ్లి వైయస్సార్ సమాధి వద్ద నివాళులర్పించారు.వైయస్సార్ ఘాటు వద్ద తల్లి విజయమ్మ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కౌగిలించుకుని ముద్దు పెట్టి ఆశీర్వదించింది. అనంతరం అంబకపల్లి గ్రామం వద్ద ఉన్న గంగమ్మ కుంట వద్ద జల హారతి కార్యక్రమానికి వెళుతూ మార్గ మధ్యలో నల్లపురెడ్డి పల్లి గ్రామంలో ప్రజల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాబుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయనీ ,రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్న పట్టించుకోలేదన్నారు.సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. నలుపు రెడ్డిపల్లి, ఎర్రబల్లి ,కొత్తపల్లి పంచాయతీకి చెందిన ప్రజలు ప్రజాస్వామ్యం కూని మా ఓటు వేయనీయలేదు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్లకార్డును చూసిన జగన్మోహన్ రెడ్డి టిడిపి గతంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ఇలానే దౌర్జన్యాలు చేసి గెలవడం జరిగింది అన్నారు. నంద్యాల లో ఒకటిన్నర సంవత్సరాల తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో 30 వేల మెజార్టీతో వైసిపి గెలుపొందడం జరిగిందన్నారు.పాడా నిధుల ద్వారా అంబకపల్లె గంగమ్మ కుంటకు రూ.1.4 కోట్లతో 14 ఎకరాల భూసేకరణ చేపట్టి కొత్త చెరువును నిర్మించారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీ నిధులతో రూ.2.50 కోట్లు వెచ్చించి హిరోజ్‌పురం గ్రామం వద్ద భారీ సంప్‌ను ఏర్పాటు చేసి 4.5 కి.మీ మేర అంబకపల్లె చెరువుకు పైపులైన్ ఏర్పాటు చేశారు. ఫలితంగా అంబకపల్లె చెరువుకు కృష్ణా నీరు వచ్చి చేరింది. దీంతో ఈ ప్రాంత వాసులంతా సంతోషం వ్యక్తం చేశారు.గంగమ్మ కుంట వద్ద ఎంపీ అవినాష్ రెడ్డి తో కలిసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జలహారతి నిర్వహించారు. అనంతరం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు రాత్రి 9 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎవరు అధైర్యపడవద్దు మీ కండగా నేను ఉండా ఈ అరాచకాలు దౌర్జన్యాలకు భయపడేది లేదని రానున్నవి మంచి రోజులని కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాపరంగా నాణ్యత పెంచడానికి నేను ఏం చేయాలి?

పెండ్లిమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో రూ.12 కోట్ల రూసా నిధులతో నిర్మించిన అధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. పీఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటీవ్ బ్లాక్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్ బీఏ ఎకనామిక్స్ ద్వితీయ సంవత్సరం గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భావి భారత పౌరులను తయారు చేయడంలో విద్యాశాఖ కీలకమైందన్నారు. కష్టమైనది అయినా భావిభారత పౌరులను తయారు చేసే విద్యాశాఖను కోరి తీసుకున్నా. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏం చేయాలో చెప్పాల్సిందిగా సూచనలు అడిగారు. విద్యార్థులు స్పందిస్తూ ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుంటటామని చెప్పారు. కళాశాల సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థులు కోరారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని లోకేష్ వివరించారు. ఉచిత బస్సు సౌకర్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థినిలు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జేసీ అధితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, వైవీయూ వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాసరావు, విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ ఘాట్ కు వేరు వేరుగా జగన్, షర్మిలా ఘన నివాళ్ళు





పులివెందుల, సెప్టెంబరు 2, ప్రభాత వార్త:

ఇడుపులపాయి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధికి మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎపి ఛీఫ్ షర్మిలా రెడ్డిలు వేరు వేరుగా ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎపి ఛీఫ్ షర్మిలా రెడ్డిలు జిల్లా పర్యటనకు విచ్చేశారు. పులివెందులలో బస చేసిన మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ఆర్ ఘాట్ వద్దకు 7.50 నిమిషాలకు విచ్చేశారు. అంతకు ముందే జగన్ సతీమణి భారతి రాగా తర్వాత వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ విచ్చేశారు. వైఎస్ జగన్ రాగానే తల్లి విజయమ్మ కుమారుడిని ముద్దాడింది. అనంతరం జగన్ రెడ్డి తన తల్లి, సతీమణి, కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులతో కలిసి గంట పాటు వైఎస్ఆర్ ఘాట్ మత పెద్దలు నిర్వ హించిన ప్రత్యేక ప్రార్థనల్లో ప్రాల్గొన్నారు. ప్రార్థనలు అనంతరం వైఎస్ఆర్ ఘాట్ కు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైసీపీ నేతలను, కార్యకర్తలను పేరు పేరున పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ ఘాట్ నుండి జగన్ రెడ్డి పులివెందులకు వెళ్లేందుకు బయటికి వచ్చిన 10 నిమిషాల తర్వాత ఇడుపులపాయ గెస్ట్ హౌస్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎపి ఛీఫ్ షర్మిలా రెడ్డి తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డి, కోడలు అట్లూరి ప్రియాతో కలిసి 9 గంటలకు వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకునీ నివాళులు అర్పించారు. ఆమె కూడ తన తండ్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి దాదాపు గంట పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం అక్కడి నుండి ఇడుపులపాయిలోని గెస్ట్ హౌస్ కు వెళ్లారు. జగన్ ఇడుపులపాయికు విచ్చేయడంతో భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు వైఎస్ఆర్ ఘాట్ వద్దకు వచ్చి జగన్ ను కలిసేందుకు ఎగబడ్డారు. వైఎస్ఆర్ ఘాట్ లోనికి పాసు ఉన్న వారికి మాత్రమే పోలీసులు పంపడం జరిగింది. డిఎస్పీ మురళి నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పించిన వారిలో వైసీపీకి చెందిన వైఎస్ఆర్ సోదరుడు సుధీకర్ రెడ్డి, కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ కళ్యాణి, రమేష్ యాదయ్, రామచంద్రారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మేయర్ సురేష్ బాబు, మాజీ మంత్రి నారాయణ స్వామి, మాజీ మంత్రి ఉషశ్రీ, మాజీ మంత్రి అంజాద్ బాష, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, డిసిసిబి మాజీ ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, జడ్పీటీసీ శివ ప్రసాద్ రెడ్డి, కదిరి సమన్వయ కర్త మగ్బల్ బాష, పూలా శ్రీనువాసులు రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, పులివెందుల, ప్రొద్దుటూరు సమన్వయ కర్తలు ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, శివ మోహన్ రెడ్డి, నరసింహులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గరవం బాబు, సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడు చిలమర్తురు మోహన్ గాంధీ, వేంపల్లె, వేముల మండల కన్వీనర్లు రామకృష్ణ, వెంకటేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సుమిత్రమ్మ భర్తకు విద్యుత్ ఆటో అందించిన కలెక్టర్

రాజంపేట, సెప్టెంబర్2 ప్రభాతవా ర్త

ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన హామీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి 24 గంటల్లో నెరవేర్చారు. సోమవారం ములక్కాయలపల్లెలో మంచంలో ఉన్న సుమిత్రమ్మకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య పింఛన్ అందజేసిన విషయం తెలిసింది. ఈ సందర్భంగా ఆమె భర్త వెంకటేష్ ను కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఆటో తోలుకుంటున్నట్టు తెలిపారు.దీంతో ముఖ్యమంత్రి విద్యుత్ ఆటో అందజేయాలని జిల్లా కలెక్టర్లు ను ఆదేశించారు. సీఎం హామీ మేరకు మంగళవారం సుమిత్రమ్మ భర్తకు ఈఆటో ను జిల్లా కలెక్టర్ అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డిఆర్ఓ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.



వెంకటేష్‌కు ఆటో తాళాలు అందజేస్తున్న కలెక్టర్

## సంక్షేమ పథకాల సృష్టి కర్త వైయస్సార్

పులివెందుల, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త:



దేశంలోనే సంక్షేమ పథకాల సృష్టికర్త అంటే వైయస్సార్ వల్లే సాధ్యమయిందని ప్రజా సంక్షేమం అంటేనే వైఎస్ఆర్ అని ఆయన ప్రవేశ పెట్టిన పథకాలే ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచేలా చేశాయని, దేశవ్యాప్తంగా రాజకీయనాయకులకు ప్రజా పాలన ఎలా చేయాలో చేసి చూపించి ఆదర్శంగా నిలిచారు అని మహానేత మరణాన్ని తట్టుకోలేక ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వందల మంది మృతి చెందారు అని వారందరికీ మహానేత తో పాటు నివాళులు అర్పిస్తున్నా నని కాంగ్రెస్ పార్టీ ఎపి ఛీఫ్ వై యస్ షర్మిలా అన్నారు. వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా ఇడుపుల పాయలోని వైయస్సార్ సమాధి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి మహానేతకు నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహానేత మరణించి 16 సంవత్స రాలు పూర్తి అయిన కోట్లాది మంది ప్రజలు వైఎస్ఆర్ ను గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారని, వైఎస్ఆర్ ది అద్భుతమైన జీవితం అని ఈ లోకం విడిచి 16 ఏళ్ళ అయినా నేటికి ప్రజల గుండెల్లో సజీవంగా బ్రతికే ఉన్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, సింగం రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, శివ మోహన్ రెడ్డి, నరసిం హులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గరవం బాబు, సత్యసాయి ఉపాధ్యక్షుడు చిలమర్తురు మోహన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణవీధి వినాయకుని వద్ద అన్నదానం

**చిట్వేలి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:**



వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా స్థానిక బ్రాహ్మణ వీధి ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.మంటపనిర్మానంతో పాటు దేవాలయ అభివృద్ధికి తమ కుటుంబ పెద్దగా సహాయం అందిస్తున్న గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డిని బ్రాహ్మణ వీధి పెద్దలు ఘనంగా సత్కరించారు. గురువారం లడ్డువేలం, నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉత్సవ పెద్దలు నరసింహ,వెంకటేశు,వేమన యువజన సంఘం సభ్యులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**పీలేరు , సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్రెడ్డి పేదల గుండె చప్పుడుగా నిలచిపోయారని వైఎస్సార్సీపీ నాయకులు అన్నారు. మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతిని పురష్కరించుకుని స్థానిక పీఎల్ఆర్ అపార్ట్మెంట్ ఆవరణలో వైఎస్సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ఆయన ఉన్నంత కాలం నిత్యం ప్రజల సంక్షేమం కోసం పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర చక్రధర్, మహితానంద్ ,లోకనాథరెడ్డి, ఉదయ్ కుమార్, హరిత,, కాలనీ చిన్న, చలపతి అమరనాథరెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, లోకనాథరెడ్డి. పెద్దోడు ఆబిద్ ,షాకీర్, శ్యాంరెడ్డి, అబీద్, విక్టరీ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న జనసేన వీర మహిళ..

**సుండుపల్లి, సెప్టెంబర్02, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని శివాలయం దగ్గర జనసేనాని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజలు నిరాడంబరముగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనసేన వీర మహిళ రెడ్డి రాణి గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులకు చీరలు పంపకం చేశారు. జనసేన నాయకులు వారికి పాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఉపముఖ్యమంత్రి నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని అలాగే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గం జనసేన నాయకుడు రామా శ్రీనివాస్, కత్తి రమేష్, జగిల్ ఓబులేసు, వంటేరు రాజా, రఫీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**దువ్వూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు సంబంధించి అందరి వాడని నియోజకవర్గ జనసేన నాయకుడు పాశం లక్ష్మీ నరసయ్య అన్నారు. మంగళవారం దువ్వూరులో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని కులాలకు, మతాలకు అతీతంగా ఆరాదీసే నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయన భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు, వీర మహిళలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర, కొండయ్య, బాలుడు, సంజీవరాయుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :**




స్థానిక శ్రీనివాస్ నగర్ లోని జనసేన పార్టీ ఆఫీసు నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పిఓసి శివ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కటింగ్ కార్యక్రమం, అనంతరం మానసిక దివ్యాంగులు స్కూల్ వికాస్ విహార్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పిఓసి పత్తి శివ కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రామాజీ ప్రసాద్, చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, జనసేన నాయకులు మంచాల సంజీవ్, సుంకర మురళి, మంచి శివ, అశోక్, షోయబ్, లక్ష్మణ్ సింగ్, అయేషా, నాగ ముని, మధు , కేశవ, రాము, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, పాలు పంపిణీ

**మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త.**

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని జనసేన నాయకులు ప్రభుత్వాసుపత్రిలో చిక్కిచెల పొందుతున్న రోగులకు పాలు పండ్లు, పంపిణీ చేశారు. మంగళవారం మదనపల్లి జనసేన నాయకులు రాందాస్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాములు ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం రోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. రక్తదానం, రోగులకు పండ్లు పంపిణీ, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో బిసి మహిళ నాయకురాలు మల్లికా, జన సైనికులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

**గాలివీడు, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):**



జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక బస్టాండు వద్ద సంత ఆవరణంలో మండల అధ్యక్షుడు గేట్ బాబ్జీ ఆధ్వర్యంలో పవన్కళ్యాణ్ జన్మదిన కేక్ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పవన్కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంచిపెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

**లక్కిరెడ్డిపల్లె; సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**



పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మూడు రోడ్ల కూడలి లోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి నివాళులు అర్పించి, జోహార్ వైయస్ఆర్, వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ వైయస్సార్ ను స్మరించుకున్నారూ. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సమర సింహారెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచులు వెంకటనారాయణరెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి, రమణయ్య , చేంద్రాయుడు, ఉపసర్పంచ్ లు సంజీవరెడ్డి, రాజబాబు, చిన్నప్పా, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, సుబ్బరాజు,సర్పంచ్ దుర్గయ్య, మైనార్టీ నాయకులు, చాన్ బాషా, జాకీర్, బాబ్ జాన్, సాహెబ్, ఇషాద్, తన్వీ రహమద్, ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, వైఎస్ఆర్సిపి నాయకులు దప్పేపల్లి రవిరెడ్డి, సహదేవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవనకళ్యాణ్ జన్మదిన వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 02, ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక మూడు బస్టాండు వద్ద రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఎర్రగొళ్ల రెడ్డయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్, జనసేన మండల అధ్యక్షులు పవన్ కుమార్ రాయల్, ఆధ్వర్యంలో పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి హాజరై కేక్ను కట్ చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా యువత అధ్యక్షులు ఫకీరయ్య, కావాలి ఆంజనేయులు, ప్రభాకర్, శివాజీ, సునీత, ఆంజనేయులు, రౌతు శంకర్, చంద్ర, రమణ, తెదేపా, జనసేన నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అబ్బన్న గారి రాజగోపాల్ (చిన్న) ఆధ్వర్యంలో మంగళవారం కడప జెడ్పీ ఎదురుగా భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు జీవి.రమణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల చెమట చుక్కలతోనే గృహాలు, భవనాలు నిర్మితం అవుతున్నాయని చెప్పారు. అలాంటి కష్టజీవులకు భోజనం పెట్టడం సంతోషంగా ఉందన్నారు. మధ్యాహ్నం బడి భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు స్ఫూర్తితో అన్నదానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాజగోపాల్, భూశెట్టి సాయి స్వరూప్, మంజుల రాజశేఖర్, పసల బాలాజీ, పసల హరి, పసల హర్ష, రామసిద్ధి కుమార్, షేక్ హుస్సేన్ ఆకేటి అర్జున్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త :**



జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి మాట్లాడుతూ పేదల పక్షపాతి, రాష్ట్ర అభివృద్ధి నిరంతర శ్రామికుడు అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ దినం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతుల,ఎమర్జెన్సీ వార్డులలో ఉన్నటువంటి పేషెంట్లకు బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్ అటెండరెంటే డాక్టర్ రూపానంద్, డాక్టర్ జీవి సుదర్శన్ రెడ్డి, కాపు సంఘం జిల్లా కార్యదర్శి అల్లం చంద్రశేఖర్, వీర మహిళ సంధ్య, జనసేన పార్టీ సభ్యులు దేవానంద్ బల్లాని కేశవ, భాస్కర్ రెడ్డి, రమణయ్య, రవిశంకర్ రెడ్డి, భాస్కర్, మహబూబ్ భాష, సంజీవ్, హరి, కృష్ణ రాయల్ పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**



ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన శుభసందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ జయ శంకర్,మాజీ తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నేతలు విశ్వనాథ్, రిటైర్డ్ ఎస్సై శంకర్, మంచి శివ, తోట చంద్ర శేఖర్, తోట విజయ్, యజ్ఞ వాక్కుడు, ఆకుల చంద్ర శేఖర్ బ్రదర్స్, శివ శంకర్ , ఈశ్వరయ్య, రామ కృష్ణ, జంగమయ్య, కర్రెడ్ల శివ ప్రసాద్, కర్రెడ్ల వీర రాఘవ, పత్తి శివ కళ్యాణ్, సుంకర మురళి, మంచి శివకుమార్, రామారావు, రామంజి ప్రసాద్ పాల్గొన్నారు.

## రాయల్ లండన్ ఫెల్లో ఫర్ గ్లోబల్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ యోగేష్ బాబు

**పీలేరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :**

పీలేరుకు చెందిన డాక్టర్ తుంగ యోగేష్ బాబు రాయల్ లండన్ ఫెలో ఫర్ గ్లోబల్ అకాడమిక్ ఎక్సలన్స్ అవార్డు అందుకున్నారు. యుస్ఏ ఏడొక్సియా రీసెర్చ్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రాయల్ లండన్ ఫెల్లో, ఏడొక్సియా రీసెర్చ్ సెంటర్ ఇండియా ఫౌండేషన్ డే సంయుక్తంగా ఆగస్టు 30న అస్సాం రాజధాని గౌహతిలోనీ రేడిస్సన్ బ్లూలో నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పీలేరులో మీడియాతో మాట్లాడుతూ తాను తీసుకున్న పురస్కారాల వివరాలను తెలియజేశారు. ఈ అవార్డు ను ఔట్స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ రీసెర్చ్, ఇన్నోవాషన్, గ్లోబల్ స్కాలర్లీ అడ్వాన్స్మెంట్ లో చేసిన, చేస్తున్న సేవను, ప్రతిభను గుర్తించి ప్రధానం చేశారని అన్నారు.



గౌహతిలో పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ తుంగ యోగేష్ బాబు

## ఇక సెలవయ్య గణపయ్య ... ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు

### లక్కీ డ్రిప్ ద్వారా స్వామివారివద్ద ఉంచిన 35, కేజీల లడ్డు ప్రసాదం దక్కించుకున్న భక్తుడు

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 02 ప్రభాతవార్త :**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఆవరణంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి విగ్నేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఏడు రోజులు పాటు అంగరంగ వైభవంగా స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురు భక్తులను ఆకట్టుకునే విధంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు, చివరి రోజు మంగళవారం తెల్లవారు జాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం స్వామివారి వద్ద ఏడు రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి వద్ద ఉంచిన పలు రకాల ప్రసాదాలను భక్తులు దక్కించుకునేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు, స్వామివారి వద్ద ఉంచిన లడ్డు ప్రసాదాన్ని లక్కీ డ్రిప్ ద్వారా 35, కేజీల లడ్డు కొండు మహేశ్వర్ రెడ్డి,1,43,000/ వినాయక స్వామి మెడలో వేసిన లక్ష్మి మాల మాచుపల్లి వెంకట కృష్ణారెడ్డి,36000 వెండి విగ్రహం సొంతం చేసుకున్న గొడుగునురికి చెందిన వంకెల రామసుబ్బారెడ్డి,లక్ష రూపాయలతో స్వామివారి వెండి కలశం సొంతం చేసుకున్న మన్యం రాజేశ్వరి,98,000/ స్వామివారి వద్ద ఉంచిన వెండి ప్లేటును సొంతం చేసుకున్న ఆడిటర్ సంపంగి శివ కిషోర్, 72,000/ స్వామివారి వద్ద ఉంచిన వెండి బుట్టను బైరెడ్డి వెంకటసుబ్బారెడ్డి సొంతం చేసుకున్నారు,38,000/ స్వామివారి వద్ద ఉంచిన వెండి దీపాలను మజారి రామ కృష్ణయ్య సొంతం చేసుకున్నారు,30,000/ స్వామి వారి వద్ద ఉంచిన కుంకుమ భరణి పాలకొలను రామాంజనేయరెడ్డి సొంతం చేసుకున్నారు,35,000/ స్వామి వారి వద్ద ఉంచిన వెండి పూలు లక్ష్మీనారాయణ సొంతం చేసుకున్నారు. 23,000/ స్వామివారి వద్ద ఉంచిన వెండి రుద్రనేని రమణయ్య సొంతం చేసుకున్నారు.20,000/ స్వామివారి వద్ద ఉంచిన వెండి ఉంగరందేవిరెడ్డి రాజా రెడ్డి చేసుకున్నారు.10,500/ స్వామివారికి సమర్పించిన వివిధ రకాల పండ్లు అరవ అనిల్ కుమార్ రెడ్డి దక్కించుకున్నారు,5,500/ స్వామి వారి వద్ద ఉంచిన చెరుకు గడులను కొండా వెంకట సుబ్బారెడ్డి సొంతం చేసుకున్నారు, స్వామివారి ప్రసాదాలు దక్కించుకున్న పలువురికి శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి విగ్నేశ్వర దేవాలయం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు స్వామి వారి సన్నిధిలో శాలువా పూలమాలలతో సత్కరించి ప్రత్యేక బ్యాండ్ మేళా తాళాలతో వారిని సాగనంపారు, బద్వేలు పట్టణంలోని కోదండరామ స్వామి దేవాలయం ప్రాంగణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా లక్కీ డిప్ ద్వారా స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఏర్పాటు చేయడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఒకరికి ఒకరు స్వామివారి లక్కీ డ్రిప్పులో పాల్గొని స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు వైభవంగా మేరమని : బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం కోదండరామస్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఇక సెలవయ్య గణపయ్య అంటూ స్వామి వారి నిమజ్జనానికి ప్రత్యేక వాహనంలో తరలించారు, స్వామివారికి పలువురు భక్తులు అడుగడుగున మంచినీరు వారు పోసి కాయ కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, స్వామివారి మెరమణిలో పలువురిని ఆకట్టుకునే విధంగా పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మేరవని వెంబడి పలువురు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**గాలివీడు, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి వేడుకలు మండల వ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని బస్టాండు వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి ఆవుల నాగభూషణ్రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్.ఖాదర్మొద్దీన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురికీ పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా చేసినటువంటి మహత్తర కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ, ఫీజురీయింబర్స్మెంట్, రైతు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఆయన బతికే ఉన్నారని అన్నారు. అటువంటి మహానుభావులు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ చిరస్మరణీయుడు.

**తంబళ్లపల్లె సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ః**



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర కొనియాడారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో తంబళ్లపల్లి మండల కేంద్రంలో వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి దివంగత నేత వైయస్సార్ రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందిన ఏకైక నాయకుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైయస్సార్ అభిమానులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుండె పోటు తో యువకుడు మృతి..

**బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి నందు పెద్దోళ్ల మహేంద్ర (32)గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. వివరాలేకెలితే మృతి చెందిన మహేంద్ర ది అట్లూరు మండలం తంబల్ల గొండి గ్రామ నివాసి అయిన బ్రహ్మంగారి మఠం నరసన్న పల్లె గ్రామంలో వివాహం చేసుకొన్నాడు. మంగ్లవారం తంబళ్ల గొండి నుండి అత్త గారి ఊరుకి వచ్చి, పని నిమిత్తం ఐదు రోడ్ల కూడలికి వచ్చి తిరిగి అత్తగారి ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా సాయంత్రం గుండె పోటు రావడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతుడు మహేంద్ర కు భార్య ఝాన్సీ (25), ముగ్గరు కుమార్తెలు కలరు. ప్రస్తుతం భార్య గర్భిణీతో ఉంది. ఈ ఘటన తో కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో ఇరు కుటుంబాల లో విషాదం ఛాయలు నెలకొన్నాయి.

## మహిళ అదృశ్యం

**రామసముద్రం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

రామసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం సంఘటన 30వతేదీ రాత్రి సుమారు 2.00 గంటల సమయంలో జరిగిందన్నారు.ఎస్సై డి రమేష్ బాబు వివరాలు ప్రకారం రామసముద్రం మండలం, కాప్పల్లె పంచాయతీ పరిధిలోని గుట్టవారిపల్లి గ్రామానికి చెందిన శ్రుతి అర్చన, వయసు 21 సంవత్సరాలు, జ్ఞానాంబికా కాలేజీ, మదనపల్లె విద్యార్థిని ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అదృశ్యమైన శ్రుతి అర్చన శరీర ధారణ: ఎత్తు సుమారు 5 అడుగులు, గోధుమ వర్ణం, నల్లని జుట్టు, సన్నగా ఉంటుంది. అదృశ్యమైన సమయంలో తెలుపు చూడీదార్, నల్ల ప్యాంట్, నల్ల చున్నీ ధరించి ఉంది. ఈమె అదృశ్యం విషయమై రామసముద్రం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై డి .రమేష్ బాబు తెలిపారు.

## చరిత్ర మరవని మహానేత డాక్టర్ వైఎస్ఆర్.

**చిట్వేలి,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**



చరిత్ర మరవని మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ అని వైసీపీ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ నాయకులు చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, ఎల్ వి మోహన్ రెడ్డి లు అన్నారు. మంగళవారం డాక్టర్ వైయస్సార్ 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కర్షకుడు,శ్రామికుడు, విద్యార్థి, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరి కష్టాన్ని పాదయాత్రలో గుర్తించి వారందరికీ మేలు చేసిన ఏకైక వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఎన్నో సేవలను ప్రజలకు చేరువచేసి జనహృదయనేతగా మిగిలిన ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక వైసిపినాయకులు ఎం.కనకరాజు, గిరిబాబురాజు, మోసాటి రాముడు, సుబ్బరా యుడు, రవీంద్ర, పెంచలయ్య,సుధాకర్ సర్పంచ్ లు చంద్రశేఖర్,ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, మరియు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనం బిల్లులు చెల్లించలేదని ఫిర్యాదుపై విచారణ



**మైదుకూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

మైదుకూరు మండలంలోని విశ్వనాథపురం పంచాయతీ గంగవరం గ్రామంలో పంచాయతీ నిధులతో అంగన్వాడి సెంటర్ కాంట్రాక్టర్ నానుబాల వెంకటసుబ్బయ్య నిర్మాణం చేపట్టారు. పనులకు బిల్లులు చెల్లించలేదని స్పందనలో ఫిర్యాదు పై సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బద్వేల్ డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామ శేషయ్య విచారణ చేపట్టారు. ఫిర్యాదు దారుడు నానుబాల వెంకటసుబ్బయ్య సమక్షంలో ఎంపీడీవో శ్రీధర్ నాయుడు పిఓపి ఆర్ డి ఫ్లోరెన్స్ పిబి, పంచాయతి కార్యదర్శులు సుబ్బరాయుడు, పవన్ కుమార్, ఇంజనీరింగ్ అధికారి కొండయ్య చర్చించారు. గతంలో పని చేసిన మరొక పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ విచారణకు రానట్టు తెలిసింది. అభివృద్ధి పనులకు సంబంధించి తనకు 10.88 లక్షలు రావాల్సి ఉందని ఫిర్యాదుదారుడు అన్నారు. ఈ విషయంపై డిడిఓ వివరణ ఇస్తూ పంచాయతీలో పనిచేసిన అధికారులతో చర్చించి రికార్డులు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**పులివెందుల, సెప్టెంబరు 2 ప్రభాత వార్త:**

పులివెందుల పట్టణంలోని దివంగత నేత వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా భాకరాపురంలోని వైయస్సార్ ఆడిటోరియం ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మున్సి పల్ ఇంచార్జ్ వైయస్ మనో హర్ రెడ్డి మెగా శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరం నందు వందలాదిమంది వైయస్సార్ అభిమానులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడిన వారమవుతామని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఆరోగ్యం కూడా మెరుగవుతుందని రక్తదానం చేయడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్లు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ సారథి డాక్టర్ వైయస్సార్

**దువ్వూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సారథి అని రాష్ట్ర వ్యవసాయ మాజీ సలహాదారుడు తిరుపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం దువ్వూరు లోని మూడు రోడ్ల కూడలిలో వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ వంటి పథకాలు గుర్తుకు వస్తాయన్నారు. ఆయన పేద ప్రజలకు చేసిన సేవలు మరువరానివి అన్నారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, చిరాకి భాష తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సిద్ధవటం సెప్టెంబర్2 ప్రభాతవార్త:**

రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన సిద్ధవటం బస్టాండ్ కూడలిలో భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఒకరినొకరు కేక్ తినిపించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ నేత కృష్ణ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ నిర్వహించి వైద్యులతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఉపసర్పంచ్ హితాయతుల్లా పోలిశెట్టి శ్రీనివాసులు పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర మల్లు వెంకటసుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు పసుపులేటి వెంకట కళ్యాణ్ మైనార్టీ నాయకుడు గౌస్ దేరంగుల శ్రీకాంత్ అవ్వరు రవిశంకర్ కూటమి నేతలు వీర మహిళలు జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## మరువలేని నాయకుడు వైయస్

కె.వి పల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:


మహిళలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాజకీయాలకు కులాలకు అతీతంగా ప్రజాసేవ నిస్వార్థంగా ప్రజలకు అన్ని రకాల సేవలు అందించిన మరువలేని మహానాయకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జెడ్పిటిసి గజ్జల శృతి అన్నారు. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కెవిపల్లి మండలంలో పలువురు పేదలకు అన్నదానముతో పాటు మహిళలకు శిరసారే పంపిణీ చేశారని ఆమె తెలిపారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :


వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్.విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, అనీషారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, షమీంఅస్లాం, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### మున్సిపల్ కమీషనర్‌కు విన్నపం

మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :


కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మున్సిపాలిటిలో పరిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ పెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రెజరర్ అమ్మూలూర్ వృద్విరాజ్‌కమీషనర్ ప్రమీళకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు పనిభారం ఎక్కువ అవుతోందని అదనంగా కార్మికులను నియమించి పనిభారం తగ్గించాలన్నారు. గత కొన్నేళ్ళుగా కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు ఉన్నాయన్నారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుల కుటుంబసభ్యులకు రావాల్సిన బెనిఫిట్స్ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారు. రిటైర్డు అయినకార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు కాని లేదా బదిలీలుగా, డెయిలీ కూలీలుగా పనిచేస్తున్న సీనియర్ కార్మికులకు పని కల్పించాలన్నారు. ఆప్కాస్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. పారిశుద్ధ్య విభాగంలో మేస్త్రీ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :


నివాళులర్పిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రరాష్ట్రాభివృద్ధికి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్‌కె.బాషా, పట్టణ అధ్యక్షులు ఎస్.మహబూబ్‌ఫీర్, ముబారక్‌ఖాన్, శరత్‌కుమార్‌రెడ్డి, ఆర్.నాగరాజు, ఖాసీంవల్లి, వెంకటరమణ, ఈశ్వరమ్మ, సోము తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సమస్య లేదు

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలో రైతులకు యూరియా సమస్య లేదంటూ వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటి వరకు నిమ్మనపల్లె మండలం అగ్రహారం గ్రామం నందు మండలంలో 450 బ్యాగులు యూరియా సంవృద్ధిగా ఆన్నయని, అవసరనమైన రైతులు ఎరువులను స్తానిక కేంద్రాల ద్వారానే పొందగలరని తెలిపారు. పక్క మండలాలకు వెళ్ళి ఇబ్బందులు పడాల్సిన వసరం లేదన్నారు. రైతులకు యూరియా ఎంత అవసరమో అంతవరకే ఇస్తున్నట్లు తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు సచివాలయాలు, వ్యవసాయ కార్యాలయాలను సంప్రదిస్తే యూరియాను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు వ్యవసాయ అధికారులు సూచించారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని 33కెవిలైన్ మరమ్మత్తులు కారణంగా నేడు బుధవారం నిమ్మనపల్లె, పరిసర గ్రామాల్లోని విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. అదే విధంగా 4న గురువారం వెంగంవారిపల్లె పరిసర ప్రాంతాల్లో త్రీపేస్ అగ్రికల్చర్ సప్లైలో అంతరాయం కలగవచ్చునన్నారు. ప్రజలు దీనిని గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

## 1098 పై విద్యార్థులకి అవగాహన సదస్సు

యర్రగుంట్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసిడిసిఎస్ ముద్దనూరు ప్రాజెక్టు పరిధిలోని యర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐసిడిసిఎస్ సూపర్వైజర్స్ ఓబులమ్మ నిర్మల సంయుక్తంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మనాభం మాట్లాడుతూ పిల్లల కొరకు ఉన్నటువంటి చట్టాలు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవటానికి పరిష్కరించుకోవటానికి 1098 గురించి అవగాహన కూడా కలిగి ఉండాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగ కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబరుని 1098 పై అవగాహన కలిగి ఉండాలని, ఈ టోల్ ఫ్రీ నెంబర్ పిల్లల కోసం ప్రత్యేకంగా ఉచితంగా అవసర సేవ ఫోన్ ద్వారా 24 గంటలు పని చేస్తుందని బాల్యవి వాహాలు శారీరక మానసిక వేధింపులకు గురైనప్పుడు ఇంటి నుండి తప్పిపో యినప్పుడు మరియు ఏ ఇతర సమస్యల ఎదురైనా పిల్లలు వెళ్లి తొంబై ఎనిమి ది నెంబర్ కి ఫోన్ చేయాలని తెలియజేశారు. ఓబులమ్మ మాట్లాడుతూ వేయించిన నెంబర్ అనేది పిల్లలకు ఒక ఆయుధం లాంటిదని అన్నారు. నిర్మల మాట్లాడుతూ 1098 నెంబర్ అనేది దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఈ టోల్ ఫ్రీ నెంబర్ను గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ కీర్తి పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు అంగన్వాడీ సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరంలో లేగ దూడల ప్రదర్శన

తొండూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



మండలంలోని ఇనగలూరు గ్రామంలో మంగళవారం వ్యవసాయ స్నాకేతిక యాజమాన్య సంస్థ ఆర్థిక సహాయంతో ఉచిత పశు వైద్య శిబిరం మరియు లేగ దూడల ప్రదర్శన చేయడం జరిగినది ఇందులో భాగంగా పులివెందుల ఉపసంచాలకులు డాక్టర్. ఆర్ అమర్నాథ్ రెడ్డి జిల్లా వ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్.మాధవి, డాక్టర్. ఈరఘుబాలక్రిష్ణ మరియు డాక్టర్ సుబ్బరాయుడు ఇందులో పాల్గొన్నారు లేగ దూడలకు ఖనిజ మిశ్రమ ఇటుకలు, మరియు మందులు సరఫరా చేయడం జరిగింది ఈ ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు తగిన మందులు తో రైతులు సద్వినియోగం చేసుకొని డాక్టర్ సమక్షంలో 48 గేదెలకు గర్భ సంబంధిత పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ రఘు బాలకృష్ణ ఇంకా పశు వర్తకసహాయకులు మోనిక,విద్యావతి, నితిన్,సతీష్మరియుల్యాబ్ సిబ్బంది మమత, సతీష్ పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడేనీ పాటించాలి

రామాపురం సెప్టెంబర్ 02 ప్రభాతవార్త



వారంలో ఒకరోజు శుక్రవారం తప్పకుండా డ్రైడేనీ పాటించాలని మండల వైద్యాధికారి వినోద్ కుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నెలలో మొదటి మంగళవారం జరిగే ఆశాడే నిర్వహించారు. ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి సబ్ యూనిట్ అధికారి జయరామయ్య ఆధ్వర్యంలో డ్రైడే గురించి వివరించారు దోమలు వృద్ధి చెందకుండా వారంలో ఒకరోజు శుక్రవారం డ్రైడే పాటించాలని ఆయన సూచించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించేటప్పుడు డంపింగ్ యార్డ్ లను ఎప్పటికప్పుడు వాటిని క్లియర్ చేయించాలన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు చికెన్ గునియా మలేరియా వ్యాధుల గురించి విస్తారంగా ప్రచారం చేయాలన్నారు ఆ బైట్ మందును పిచికారి చేయించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేఖా నాయక్ హెల్త్ సూపర్వైజర్లు ఉమామహేశ్వరి క్రిస్టఫర్ ఎం.ఎల్ హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జాతీయ పోషకాహార వారోత్సవాలు

తొండూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు డాక్టర్ ఆరిపుల్లా అధ్వర్యములో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల యందు అన్ని వయసుల వారికి పోషకాహారం ప్రాధాన్యత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, మాత , శిశు సంక్షేమ సేవల నమోదు ఆన్లైన్ యందు మరియు రికార్డ్స్ యందు నమోదు చేయాలని అన్ని రకాల సేవలు 100 శాతం అందించాలని తెలిపారు. కాలానుగుణ వ్యాధుల ఉధృతి కొరకు ముందుగానే నిఘా ఉంచాలని ఉంచి,ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండాలని 108, 104 వాహన సేవలు ప్రజలు వినియోగించు కొనేలా అగహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాల ప్రాముఖ్యత గురించి తెలుపాలని. అన్ని వయసుల వారి యందు రక్త హీనత నివారణ చర్యలూ చేపట్టాలని తెలిపారు. ఇందులో డాక్టర్ రేష్మా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, ఉప ఆరోగ్య విద్యాధికారి మల్లయ్య, సూపర్వైజర్ శశికళ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

ముద్దనూరు సెప్టెంబర్ 02. ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పేద ప్రజల గుండె చప్పుడు, మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నాయకుల ఆధ్వర్యంలో చిత్రపటానికి గజమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి,శ్రీనివాసులు, స్టేట్ ఐటీవింగ్ జాయింట్ సెక్రటరీ ఆకుల రవికుమార్,రాజశేఖర్ రెడ్డి,శివరామి రెడ్డి,సూర్యముని రెడ్డి,రమణ వెంకట్‌ఆర్ట్స్, సుబ్రమణ్యం, విజయ్, వాసు, నాయకులు పాల్గొన్నారు.

## లడ్డు దక్కించుకున్న డాక్టర్ వెంకట్.

తంబళ్లపల్లె సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె క్రాస్ రోడ్ లోని శ్రీ సిద్ధి వినాయక స్వామి లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో ప్రభుత్వ డాక్టర్ వెంకట్ రూ35 వేలకు దక్కించుకున్నాడు. ఈ విషయమై స్థానిక సిద్ధి వినాయక యూత్ సభ్యులు మంగళవారం డాక్టర్ వెంకట్, దివ్య దంపతులను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని సాంప్రదాయ బద్ధంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ దంపతులు తంబళ్లపల్లె వినాయక స్వామి ప్రసాదం దక్కడం పూర్వజన్మ సుకృతమని తంబళ్లపల్లె ప్రజలకు స్వామి వారి కరుణా కటాక్షాలతో పాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక

తంబళ్లపల్లె సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ః



మండల కేంద్రంలో మంగళవారం మండల జనసేనాని ఎద్దుల నర్సింహులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన, కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. క్రాస్ రోడ్ లో తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.

## 2.30 లక్షలు పలికిన గణేష్ లడ్డు

రాజంపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మేకావారిపల్లి గ్రామంలో గణనాథుని నిమజ్జనం రోజున 20 కేజీల లడ్డూను వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో గ్రామానికి చెందిన వారు పూటపోడిగా లడ్డు కోసం పాడారు. చివరక్కుగన్నే సుదర్శన్ నాయుడు 2లక్షల 30 వేల రూపాయలకు వేలం పాటపడి గణేష్ లడ్డూను కైవసం చేసుకున్నాడు. స్వామి ప్రసాదాన్ని గ్రామస్తులందరికీ పంచిపెట్టారు. మిగతా లడ్డు ప్రసాదం పొలాల్లోనూ వేస్తే మంచిగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తారు. దాదాపు ప్రతి గణేష్ మండపం లోను వినాయకుడ్లులడ్డు వేలంపాట పరిపాటిగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, గన్నె అంజి ,మేక నరసింహ, తదితరులు పాల్గొన్నారు



## మరణం లేని మహా నేత డాక్టర్ వైయస్సార్

ఓబులవారిపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మరణం లేని మహా నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల నాయకులు టంగుటూరు కృష్ణారెడ్డి సూచించారు మంగళవారం ఓబులవారిపల్లి మండలం చిన్న వారంపాడు క్రాస్ లో ఉన్న దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించా. ఈ సందర్భంగా మండల సింగల్ విండో ప్రెసిడెంట్ టంగుటూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మరణం లేని మహా నాయకుడు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు ఆయన చేసిన సేవలు నేటికీ ఆయన లేకపోయినా ప్రజలలో మమేకమై బ్రతికున్నట్లే కనిపిస్తుందని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి సర్పంచులు నూక జయపాల్ రెడ్డి నాయకులు గౌరీ శంకర్ రాజు రెడ్డయ్య సుంకేసుల రప్పి భర్త కుమార్ రెడ్డి పసుపులేటి సుబ్బరాయుడు రెడ్డయ్య సుబ్రహ్మణ్యం రెడ్డి గంగరాజు కొమ్మూరు నారాయణరెడ్డి ముక్కా రమేష్ రెడ్డి మధుసూదన్ రెడ్డి నూక సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం మాట నిలబెట్టుకోవాలి

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



రజకులను అభివృద్ధి చేస్తామని వాగ్దానాలు ప్రకటిస్తూ.. కంటి తుడుపు చర్యలతోనే కాలం వెల్ల బుచ్చుతున్నారని, గత 4 దశాబ్దాల కాలంగా మేనిఫెస్టోలో పెడుతూ తరచు హామీలివ్వడం, మర్చిపోవడం పరిపాటిగా మారిందని రాష్ట్ర టూరిజం బోర్డు మాజీ డైరెక్టర్ లోగిడి జయన్న ఆరోపించారు. దశాబ్దాల రజకుల కల ఎస్సీ రిజర్వేషన్ అమలుపై సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలని కోరారు. మంగళవారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజంపేట బోయిన్ పల్లి పర్యటనలో సీఎం చంద్రబాబు రజక వృత్తిచేసే వారిని కలిసి మాట్లాడారు. రజకవృత్తిలో ఏళ్లుగా పడుతున్న కష్టాలను, సమస్యలను చూసినా సీఎం బాబు మనసు చలించడంలేదు. ప్రతి నియోజకవర్గంలో 10 వేలు రజకుల ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతి ఎన్నికల్లోనూ చంద్రబాబు వాగ్దానాలు చేసి, ఓట్లు తండుకుంటున్నారని విమర్శించారు. రజకులను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడం కోసం కంటితుడుపు చర్యగా గతంలో ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ముగ్గురు ప్రొఫెసర్ లతో కూడిన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

## విహంగ విహారంలో నిమజ్జనానికి వినాయకుడు

తంబళ్లపల్లె సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండల కేంద్రంలో గణేష్ యూత్ ఏర్పాటుచేసిన భారీ వినాయక విగ్రహం క్రేన్ సహాయంతో విహంగ విహారంతో తంబళ్లపల్లె పురవీధుల్లో ఊరేగింపుతో నిమజ్జనానికి తరలించారు. వారం రోజులుగా గణేష్ యూత్ వినాయక విగ్రహం ఏర్పాటు తోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం తో పాటు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. అనంతరం మల్లయ్య కొండ కింద మదాతం బావిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్, అధికారులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 2 ప్రభాత వార్త



వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో వెలిసిన గణనాథుడికి స్థానిక వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు సుదర్శన్ రెడ్డికి పెద్ద ప్రసాదాలు అందజేసి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి,సుబ్బరాయుడు, సర్పంచులు వెంకటనారాయణరెడ్డి, సిద్ధకనాగిరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి, రమణయ్య , చేంద్రాయుడు, ఉపసర్పంచ్ లు సంజీవరెడ్డి, రాజబాబు, చిన్నప్పా, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, సుబ్బరాజు దుర్గయ్య,మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్,, సాహెబ్, ఇషాద్, తన్వి రహమద్ పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సంక్షేమ సారధి వైయస్సార్

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



కడప జెడ్పి దగ్గర ప్రేమాలయం అనాధ ఆశ్రమంలో కడప నార్త్ జోన్ అధ్యక్షులు, గల్ఫ్ కన్వీనర్ బి.హెచ్. ఇలియాస్ అధ్వరములో అల్పాహారం అందించారు. వారితో కలిసి వైఎస్ఆర్ చిత్రకానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ మరువలేని మహా నాయకులు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి తెలుగు వారి గుండెల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుస్థిర స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమాలు వైసిపి కువైట్ కో కన్వీనర్ షా హుస్సేన్, కడప ఎన్నారై గ్రూప్ సభ్యులు షేక్ గయాజ్, బాబు భై , వై.మల్లికార్జున రెడ్డి, ఫారూఖ్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, కార్పొరేటర్లు ఐస్ క్రీం రవి, డిష్ జిలాన్, రాష్ట్ర ఇంటలెక్చువల్ అధికార ప్రతినిధి పి. కృష్ణ మూర్తి, డా.అజ్గర్ అలీ, పి.సంపత్ కుమార్, ఖాదర్, రెహమాన్ పాల్గొన్నారు.

## డిప్యూటీ డెంటల్ సర్జన్‌గా పుష్ప

పీలేరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



పీలేరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ డెంటల్ సర్జన్ గా పుష్ప మంగళవారం బాధ్యతలు చేపట్టారు గతంలో 2006 నుండి 2008 వరకు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు దంత వైద్యురాలుగాను తర్వాత 2014 నుండి 2023 వరకు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే దంతవైద్యాలుగా పని చేశారు. అనంతరం బదిలీపై చిన్న గొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో పదోన్నతి పై పీలేరు లోని 100 పడగల ఏరియా ఆసుపత్రి నందు డిప్యూటీ డెంటల్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టారు. దీంతో హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తో పాటు వైద్యులు నర్సులు, సిబ్బంది, ఆమెను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళ్లు

పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఆఫీసు వద్ద ఉదయం వైసిపి విగ్రహమునకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోరు మామిళ్ల ప్రధాన రహదారిలోని వైయస్సార్ సర్కిల్ వద్దనున్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. తరువాత ఆసుపత్రి ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గములోని నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడి విఫలం

ముద్దనూరు సెప్టెంబర్ 02. ప్రభాతవార్త:

కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారి పక్కన ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపంలోని లేత్ మిషన్ ఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్సాఫ్రర్మర్ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ తీగలను కత్తిరించి విద్యుత్ ట్రాన్సాఫ్రర్మర్ లోని ఆయిల్, కిందపడబోసి, అందులోని విలువైన కాపర్ వైర్ ని దొంగతనానికి పాల్పడి వెను తిరిగి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. మండల పరిధిలోని శెట్టివారిపల్లె గ్రామంలోని సచివాలయం సమీపంలో ఉన్న ట్రాన్సాఫ్రర్మర్, ప్రైవేట్ సెల్ టవర్ కు చెందిన ఓ విద్యుత్ ట్రాన్సాఫ్రర్మర్, ఆరవేటి పల్లె గ్రామంలోని రైతు పొలాలలోని విద్యుత్ ట్రాన్సాఫ్రర్మర్లను, రహదారికి సమీపంలోని కర్మాగారాల ఆవరణలోని విద్యుత్ ట్రాన్సాఫ్రర్మర్లను ధ్వంసం చేసి అందులోని విలువైన కాపర్ వైర్లను దొంగలించకపోవడంతో రైతులు, మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విద్యుత్ ట్రాన్సాఫ్రర్మర్లపై వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతులు ప్రజలు కోరుతున్నారు.

## కాలువలో పూడిక తొలగించాలి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



కాలువ నిర్మాణం చేపట్టి, కాలువలో పూడిక తొలగించాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ పి యండి నజీర్ అహమ్మద్ కోరారు. మంగళవారం ఆయన ఈ విషయమై మున్సిపల్ కమీషనర్ రవిచంద్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణానికి ప్రధానమైన డ్రైనేజి కాలువ రామేశ్వరం నుండి కొత్తపల్లి వరకు ఉన్నదని, గత ప్రభుత్వ పాలకులు వార్డ్ కౌన్సిలర్లు రామేశ్వరం నుంచి 25వ వార్డ్ మట్టి మసీద్ వరకు కాలువ పూడికను తీసి కొత్తగా ఇరువైపులా గోడ నిర్మించారని తెలిపారు. ఇప్పుడు ప్రస్తుతం 26వ వార్డు, 28వ సచివాలయం నుండి ఉస్మాన్ మసీదు వరకు దాదాపు మూడు వందల మీటర్లు ప్రధానమైన కొత్తపల్లె కాలువకు సంబంధించిన ఒక సైడు వాలు పడిపోయే పరిస్థితిలో ఉందని, చుట్టూ ప్రక్కల ప్రజలకు చాలా సమస్యగా ఉంది. కాబట్టి పరిశీలించి ఆ కాలువ నిర్మాణం చేపట్టాలని, కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పూడిక ఎక్కువగా ఉన్నదని, అందు వలన పూడిక కూడా తియ్యాలని వివరించారు. దాని పక్కన రోడ్డు వేయాలని కోరారు. పట్టణంలో తెలికపాటి వర్షాలు వచ్చినా ఆ డ్రైనేజీ నీరు అంతా నివసించే ఇళ్ళలో ప్రవేశించడం ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆ మురికినీరు వచ్చినా ఎటుపోవడానికి దారి లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు అనారోగ్యానికి డెంగు, మలేరియా అటువంటి వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కావున తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రముఖ న్యాయవాది జిలాని భాష పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు నిలువెత్తు రూపం డాక్టర్ వైయస్సార్

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు సంక్షేమం అందించి ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు నిలువెత్తు రూపంలో నిలిచి ఆదర్శంగా నిలిచారని నియోజకవర్గ వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్ 16 వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని వైయస్సార్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ మల్లెల ఝాన్సీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సీపి కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మల్లెల రాజారాం రెడ్డి, వైసిపి పొద్దుటూరు మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య మున్సిపల్ కౌన్సిలర్లు మహిళా నాయకురాల్లు. నాయకులు. వైఎస్ఆర్సిపి పార్టీ వివిధ ప్రజా ప్రతినిధులు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పెద్దమండెం సెప్టెంబర్ 2 ప్రభాత వార్త



సినిమాల్లో పవర్ స్టార్ ప్రజాసేవలో పీపుల్ స్టార్‌గా గుర్తింపు పొందిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం పెద్దమండెం బస్టాండ్ కూడలిలో జరుపుకున్నారు. బాణాసంచా పేలుళ్ల మధ్య డ్రమ్స్ వాయిద్యాలతో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఊరేగింపుగా నిర్వహించారు. ప్రజాసేవలో అవినీతికి తావు లేకుండా నీతి నిజాయితీ ప్రతిరూపంగా నిలిచిన పవనన్న మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలుగా ప్రజా సేవకు అంకితం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు రవి భాస్కర్ వీరాంజి బాబి ఫారూఖ్ మల్లీ హుస్సేన్ హర్ష పాల్గొన్నారు

## గణపయ్య ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలి



ఒంటిమిట్ట సెప్టెంబర్ 02( ప్రభాతవార్త)

మండల కేంద్రమైన ఒంటిమిట్ట రామాలయం వద్ద వినాయక చవితి పర్వదిన సందర్భంగా తాత్కాలికంగా వినాయకుని విగ్రహాన్ని గ్రామస్తులు నెలకొల్పడం జరిగింది. నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు విశేషంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట ప్రజల ఆహ్వానం మేరకు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి. జగన్ మోహన్ రాజు మంగళవారం గణనాధుని దర్శనార్థం ఒంటిమిట్టకు రావడం జరిగింది. ఈ సందర్భంగా నాయకుల ఆధ్వర్యంలో ఆయన ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మండల ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పాడి పంటలతో ఎటువంటి విఘ్నాలు లేకుండా జీవించాలంటూ భక్తి ప్రపత్తులతో ప్రమద గణపతిని వేడుకోవడం జరిగింది. ఆయన వెంట మండల టిడిపి నాయకులు ఏవన్ కాంట్రాక్టర్ వెంకటరమణ, నల్లగొండ .వెంకటసుబ్బారెడ్డి, పసుపులేటి కృష్ణ, సన్నీ, పత్తి. సుబ్బరాయుడు, బూసి .రామచంద్ర, మన్నేరి .హరి నాగేంద్ర, అనిల్ కుమార్, నాగయ్య, కత్తి. అయ్యవారయ్య గ్రామస్తులు ఉన్నారు.

## మరపురాని మహానేత వైయస్సార్..

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



వైసిపి కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలి రెడ్డి ఆధ్వర్యములో కువైట్ మాలియా ప్రాంతంలో పవన్ ఆంధ్ర రెస్టారెంట్‌లో వైయస్సార్ చిత్రపటానికి కమిటీ సభ్యులు అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో కమిటి గల్ఫ్ కో కన్వీనర్ గో విందు నాగరాజు, గల్ఫ్ సలహాదారులు నాయని మహేశ్వర్ రెడ్డి, గల్ఫ్ ప్రతి నిధి నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కువైట్ కో కన్వీనర్లు కావేటి రమణ యాదవ్, మర్రి కళ్యాణ్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, లక్ష్మి ప్రసాద్, షేక్ రహ మతుల్లా, అప్సర్ అలీ, ఉపాసన వెంకట రమణ రెడ్డి, గజ్జల నరసారెడ్డి,అబూ తురాబ్, పెరుగు ప్రభాకర్, మహబూబ్, వాసు దేవా రెడ్డి, షేక్ మహబూబ్, గంగిరెడ్డి, సి. వెంకట సుబ్బరాజు, రెడ్డియ్య రెడ్డి, పాటూరు వాసు రెడ్డి, షేక్ యాసిన్, మణి బాబు, హరినాథ్, నరసింహ రెడ్డి, హనుమంత్ రెడ్డి, షంషుద్దీన్, పాణ్యం శ్యామల పాల్గొన్నారు.

## వినాయకుని సందర్శించిన మంత్రి



రామాపురం సెప్టెంబర్02: ప్రభాతవార్త

మండల కేంద్రం కస్బాలో ఉండే వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మరియు టీడీపీ కార్యకర్తలు ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రి కి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు మంగళ వాయిద్యాలు, మద్య దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పరిశీలించే నేత పవన్ కళ్యాణ్

### అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు



పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జగన్మోహన్ రాజు

రాజంపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ప్రజల కోసం నిత్యం పరితపించే నేత జనసేనాని పవన్ కళ్యాణ్ అని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. తన కార్యాలయంలో మంగళవారం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. జనసేనానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల కోసం ప్రజాసేవకు నిరంతరం కృషి చేస్తున్న మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగా లని అంతేకాకుండా ఆ కలియుగ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గీతాంజలి వెంకట రమణ, దొంతం శివప్రసాద్, ఎం ఎల్ నారాయణ, శివన్నారాయణ చౌదరి, మన్నేరు లక్ష్మి నరసయ్య, గుగ్గిళ్ళ చంద్రమోళి, కొండా శ్రీను, ఊటుకూరు చంగల్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో...

రాజంపేట, సెప్టెంబర్2 ప్రభాతవార్త

జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఎల్లటూరి శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజంపేట పట్టణం, మన్నూరు లోని భవిత సెంటర్ (ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం) చిన్నారులకు భోజన ఏర్పాటు చేసి వారితో కలిసి పాల్గొన్నారు. ఈ సెంటర్ విద్యుత్ బిల్లు, అదేవిధంగా పిల్లలకు ప్రతినెల ఒక పూట భోజన సౌకర్యం కల్పిస్తానని ఉపాధ్యాయులకు మాటిచ్చారు. అలాగే స్థానిక అన్న క్యాంటీన్లో పేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ తమ నాయకుడు, గత 14 నెలలుగా రాష్ట్ర ప్రగతిలో భాగమవుతూ, రాష్ట్ర ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తున్నట్లు తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాల్లని, ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు, కూటమి శ్రేణులు, అభిమానులు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



చిన్నారులతో కలిపి శ్రీనివాసరాజు సహ పంక్తి భోజనం

## వెంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు



తంబళ్లపల్లె సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో మంగళవారం టిటిడి ఆధ్వర్యంలో పవిత్రోత్సవాల అంకురార్పణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి పవిత్రోత్సవాలకు శ్రీకారం చుడుతూ ఆలయ ప్రధాన అర్చకులు అంకురార్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోసువారిపల్లె తోపాటు మండలంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పవిత్రోత్సవాలు ఈనెల 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి

మదనపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. మంగళవారం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం మరియు అనుబంధ శాఖలు, హైదరాబాద్‌లోని ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో రెండు రోజులు పాటు ఐబిఎం స్కిల్స్ బిల్డ్‌శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్స్ పర్సన్‌లు ఎం.అశ్వనికుమార్, నరేంద్రకుమార్‌లు ఐబిఎం స్కిల్స్‌పై పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ యొక్క అభివృద్ధి చెందుతున్న రంగాల్లో జ్ఞానం, నైపుణ్యాలను నిరంతరం నవీకరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్.రామోహ్మన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, డీన్‌లు, విభాగాధిపతులు డాక్టర్ మహమ్మద్‌షఫి, డాక్టర్ రోషిణి, డాక్టర్ కె.లక్ష్మియ్య తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న దృశ్యం

# ఒక్కరు నేత్రదానం చేస్తే ఇద్దరికీ చూపు వస్తుంది



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :

40వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పట్టణంలోని స్థానిక శ్రీనివాస నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం దగ్గర మంగళవారం ఉదయం ఆప్తాల్మిక్ అధికారి కెజె రఘు రామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు ఆదేశానుసారం నేత్రదాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర 2వైద్య సిబ్బంది దాదాపు 100 మందికి పెద్దయెత్తున అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మాధవిలత నేత్రదానం అవశ్యకత గురించి మాట్లాడుతూ కుల,మత వర్గ,లింగ,వయస్సు బేదం లేకుండా ఎవరయిన నేత్రదానం చేయవచ్చున్నారు. నల్లగుడ్డు అంధత్వం దెబ్బలు తగిలినప్పుడు, గాయాలయినప్పుడు, రసాయనాలు కంట్లో పడినా, వంశంపారంపర్యం గా, ఆపరేషన్ తరువాత వచ్చే కొన్ని ఇన్ఫెక్షన్ ద్వారా, అంటు వ్యాధులు ద్వారా నల్లగుడ్డు దెబ్బతిని చూపు కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు . అలాగే ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారు, కొన్నిరకాల కేన్సర్ వ్యాధితో బాధపడే వారు, హెపటైటిస్ బి,సి తో బాధపడుతున్న వారు,రేబిస్ వ్యాది ఉన్నవారు, నల్లగుడ్డు సరిగా లేని వారికళ్లు నేత్రదానంకు పనికిరావన్నారు. నేత్రదానం చేసే వారి బంధువులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ ఒక మనిషి చనిపోయిన 4 నుండి 6 గంటల లోపలమాత్రమే నేత్రదానం చేయాలని, నేత్రదానం చేసేవరకు ఫ్యాన్ గాలి శోకకుండా ఫ్యాన్లు ఆఫ్ చేయాలి, తడి దూదిని కంటి మీద ఉంచాలని,తలక్రింద ఎత్తుగా దిండు ఉంచినట్లు అయితే టిష్యూ దెబ్బతిన కుండా ఉంటుందని తెలిపారు. 10 యంయల్ రక్తం కూడా దేహం నుండి మ్యాచింగ్ కోసం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేయాలని కోరారు. ఉప జిల్లావైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత మాట్లాడుతూ మనము అందరం మరణించిన తరువాత మన కళ్లను వృదా చేసే బదులు నేత్ర దానం చేస్తే ఎంతో మందికి పూర్తి చూపులేని వారికి చూపు ఇచ్చిన వాళ్లమవుతామని, ఒకరు నేత్ర దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ నేత్ర దానం మీద ప్రతీరోజు అవగాహన కల్పిస్తూ దాతలను తయారు చేసే బాద్యత ప్రతి ఒక్క 2వైద్య సిబ్బందికి ఉందని తెలిపారు. రఘు రామిరెడ్డి మాట్లాడుతూ దేశంలో దాదాపు 10 లక్షల మంది నల్లగుడ్డు అంధత్వంతో బాధపడుతున్నారని ,ప్రతి సంవత్సరం కూడా వీరి సంఖ్య వేలల్లో పెరుగుతున్న కారణంగా మనదేశము, రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు దేశ వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ రోజు ఇక్కడ హాజరు అయిన 100 మంది తో రఘురామిరెడ్డి నేత్ర దాన ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి రాజీవ్ సర్కిల్ వరకు నేత్ర దాన నినాదాలతో ర్యాలీ నిర్వహించి సర్కిల్లో మానవ హారము ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు. ఈ ర్యాలీని చూసి వీరారెడ్డి, సంజీవరెడ్డి స్వచ్ఛందం గా ఎన్జీవోహోంకు వచ్చి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ మోహన్ కాంత్, డాక్టర్ మధు కుమార్, కడప బిసిఎస్ ఆఫీసు నుండి వచ్చిన ఆప్తాల్మిక్ ఆఫీసర్ రవికుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ,శోభ ఆప్తల్మిక్ అధికారి తేజ,సూపర్వైజర్స్,ఏయన్యంలు,ఆశలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న నాయకులు.



.బైక్ ర్యాలీలో పాల్గొన్న కూడా చైర్మన్, ఎమ్మెల్యే.

చిట్వేలి,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన నాయకులు మాదాసు నరసింహ మరియు కూటమి శ్రేణులు మంగళవారం దామోదరం సంజీవయ్య ప్రాంగణం (ఆర్ కె కళ్యాణ మండపం)నందు ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథులుగా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద,రాష్ట్ర ప్రభుత్వ విప్,శాసనసభ్యులు అరవ శ్రీధర్ హాజరయ్యారు. సభాధ్యక్షులుగా ఎమ్మెల్యే వ్యవహరించారు. ప్రాంగణం ముంగిట ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో సుమారు 130 మంది యువత,వృద్ధులు సైతం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ముక్కా రూపానందరెడ్డి,శాసనసభ్యులు శ్రీధర్ జనసేనలతో కలిసి కేకే వడ్డేపల్లి నుంచి సభా ప్రాంగణం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. కూడా చైర్మన్,ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి 10 మంది పారిశుద్ధ కార్మికులకు, 30 మంది గిరిజన మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. గత ఏడాది పది ఫలితాలలో ప్రతిభ చూపిన మొదటి,ద్వితీయ 12 మంది విద్యార్థులకు "పవనన్న విద్యా ఆశీస్సులు" పేరుతో 10 వేల నగదు ప్రోత్సాహ బహుమతులను అందించారు. 5 మంది కౌలు రైతులకు చేయూతగా 10 వేల ఆర్థిక సాయం అందించారు. తదుపరి కూడా చైర్మన్ రూపానంద రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల వారి ఉన్నతికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి అమోఘమని,తన సొంత నిధులతో రైతులకు పేదలకు విద్యార్థులకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. సభా అధ్యక్షులు ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 ఏళ్ల కృషి, నిరంతర శ్రమ జనసేన పార్టీ పురోగతికి నిదర్శనమన్నారు. పార్టీలోని క్రియాశీలక సభ్యుల ఎదుగుదల కోసం దసరా నుంచి "త్రిశూల్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు సెప్టెంబర్ మాకు పండుగ రోజులు అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎంపీటీసీ నానబాల.నాగార్జున, సర్పంచ్ గుత్తి నరసింహులు, జబర్దస్త్ కమెడియన్ సద్దాం, మాజీ ఎంపీటీసీ శివ రాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి,మైసూరువారి పల్లి సర్పంచ్ కారుమంచి సంయుక్త, స్థానిక జనసేన నాయకులు మాదాసు శివ,అవినాష్, పగడాల శివ, ఎం రాజా, రాధా కృష్ణ,పసల శివ,కంచర్ల సుధీర్ రెడ్డి, తుపాకుల పెంచలయ్య, రియాజ్,హరి ప్రసాద్, కూటమి నాయకులు మధుసూదన్,బొంతల నాగేశ్వర, రాయన ఆదిలక్ష్మమ్మ, సిహెచ్ఎస్ బాధ్యుడు గాడి ఇంతియాజ్, జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు,వేలాది మంది అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉల్లి రైతులతో ఆడుకుంటున్న కూటమి ప్రభుత్వం



పులివెందుల,సెప్టెంబరు 2, ప్రభాత వార్త:

ఉల్లి సాగు చేసే రైతుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆడుకొంటోందనీ రాష్ట్రంలో ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని కూటమి ప్రభుత్వమే ఎరువుల బ్లాక్ మార్కెటును ప్రోత్సహిస్తోందని మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందులలో రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు పులివెందుల పట్టణం నుంచి ఇడుపులపాయకు మంగళవారం ఉదయం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోడ్డు మార్గాన బయలుదేరీ వెళ్ళగా మార్గమధ్యంలో తాళ్లపల్లి గ్రామం వద్ద ఉల్లి రైతులు జగన్మోహన్ రెడ్డి కోసం రోడ్డు ఇరువైపులా ఎదురుచూస్తుండ టంతో కాన్వాయ్ నుంచి దిగి రైతులతో మాట్లాడి ఉల్లిపంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులతో కూటమి ప్రభుత్వం ఆడుకొంటోందని ఉల్లి ,అరటి తాగు చేసే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్రంలో ఏ పంటకు కూడా కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించలేదని రైతులు ఉల్లి పంట సాగు చేయగా కూలి ఖర్చులు కూడా రావడంలేదని ప్రభుత్వమే రైతులు వద్ద ఉల్లిని కొనుగోలు చేయాలని ఉల్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు కూడా ఇవ్వలేదన్నారు. మా ప్రభుత్వ పాలనలో ఏనాడు ఎరువులను బ్లాక్ లో అమ్మలేదని కానీ కూటమి ప్రభుత్వమే ఎరువులను బ్లాక్ లో అమ్మడానికి ప్రోత్సహి స్తుందని కూటమి ప్రభుత్వం రైతులకు శాపంలా మారిందని వారన్నారు ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని లేకపోతే రైతుల కోపాగ్నికి గురి అవాల్సి వస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వం లో చీనీ ధరలు 20 వేల రూపాయలు పైగా ఉండేదని కానీ ప్రస్తుతం కేవలం 15 వేలకు మించి లేదు అని సూట్ లేని వ్యాపార సౌకర్యం కల్పించిన ఘనత మా ప్రభుత్వందే అని అన్నారు. ఇప్పటికైనా చీనీ రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఎంపి అవినాష్ రెడ్డి, మండల నాయకులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తోటోత్సవంలో దర్శనమిచ్చిన శివపార్వతులు

బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 02 ప్రభాతవార్త :

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నాలుగు రోడ్ల సర్కిల్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం తెల్లవారుజామునుండే వేద పండితులు బోయలకుంట్ల సుబ్బ నరసయ్య స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం రాత్రి వివిధ రకాల ఆకులతో ప్రతిమలతో మరియు పలువురు భక్తులను ఆకట్టుకునే విధంగా తోటోత్సవం కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు,తోటోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో పలువురు భక్తులు పాల్గొని తోటొస్తవాన్ని తిలకించారు,భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు కలకండ ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం వలన పలువురు భక్తులు స్వామివారి దర్శనం తోటొస్తవాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు, భక్తులకు కమిటి సభ్యులు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నేత్రదానం పై అవగాహన



దువ్వూరు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందిచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి సురేష్ బాబు, కంటి వైద్య నిపుణులు చంద్రమోళిలు మాట్లాడుతూ నేత్ర దానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో నేత్ర దాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో 5 సెకండ్లకు ఒకరికి అంధత్వం వస్తుందన్నారు. 2 లక్షల 70 వేల మందికి కంటి చూపు వచ్చేందుకు నల్ల గుడ్డు అవసరమని కేవలం 50 వేల మంది మాత్రమే నేత్ర దానానికి ముందుకు వస్తున్నారని అన్నారు. అందువల్ల కంటిలో ఉన్న నల్ల గుడ్డును అంద చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది రాజగోపాల్, సువర్ణ, శాంతకుమారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కష్టాలు తీర్చాలి

బద్వేలు, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త

బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పరిధిలో రైతులు ఇప్పటికే వరి నాట్లు వేశారని వారందరికీ ఆర్ బి కే ద్వారా యూరియాను సరఫరా చేయాలని సిపిఐ ఎంఎల్ కడప జిల్లా స్టాండింగ్ కమిటీ నెంబర్ 1 ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు . మంగళవారం భగత్ సింగ్ నగర్ లోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు జకరయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత రైతులను మోసం చేసిందని వారు ఆరోపించారు ఆర్ బి కే ద్వారా కాకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో వారు బ్లాక్ మార్కెట్ కు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇప్ప ఇప్పటికే రైతులు సతవుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కూటమి ప్రభుత్వం రైతులకు మొండిచేయి చూపటం దుర్మార్గమని వారన్నారు. అదేవిధంగా కౌలు రైతులకు హామీలేని రుణాలను ఇవ్వాలని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో భూములు లేని రైతులు కౌలుకు చేసుకుంటున్నారని వారందరికీ రెండు లక్షల చొప్పున హామీ లేని రుణాలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని వారన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేని పక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరిక చేశారు .ఈ సమావేశంలో ఆ పార్టీ ఏరియా కమిటీ సభ్యులు విజయరావు. జయరామరాజు. నారాయణ. చంద్రపాల్.పాండు.లక్ష్మయ్య.పట్టణ కమిటీ సభ్యులు చెన్నయ్య. పోలయ్య.చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు





## భార్య బ్యాంక్ ఖాతా, పాస్‌వర్డ్, ఫోన్ కావాలని బలవంతం చేసినా గృహ హింసే

### (భర్త బలవంతం చేయడం గృహ హింస గోప్యత ఉల్లంఘనేనంటూ ఛత్తీస్‌ఘడ్ హైకోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, సెప్టెంబరు 02 ప్రభాతవార్త :

తన భార్యకు చెందిన మొబైల్ ఫోన్, బ్యాంకు ఖాతా లేదా పాస్‌వర్డ్ ఇవ్వాలని భర్త బలవంతం చేయడం అనే చర్య కూడా ఆమె గోప్యతను ఉల్లంఘించడమే అవుతుందని, దానిని గృహ హింసగా కూడా పరిగణించవచ్చని ఛత్తీస్‌ఘడ్ హైకోర్టు తీర్పును వెలువరించింది. వివాహానంతరం భార్యకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం, ఆమెకు సంబంధించిన వస్తువులు సునాయాసంగా పొందేందుకు అనుమతి ఉండదని, అలాగే ఆమె సెల్ ఫోన్ సంభాషణలు లేదా బ్యాంకు ఖాతా, పాస్‌వర్డ్‌లను పంచుకోవాలని బలవంతం చేయకూడదని, అలాంటి చర్య గోప్యత ఉల్లంఘనగానే పరిగణింపబడుతుందని గృహ హింసకు దారి తీయవచ్చని జస్టిస్ రాఖేష్ మోహన్ పాండేలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. వైవాహిక గోప్యత పారదర్శక ఆవశ్యకత బంధంపై విశ్వాసం వంటి విషయాలలో సమతుల్యత ఉండాలని ధర్మాసనం పేర్కొనింది. ఈ కేసులో హిందూ వివాహ చట్టంలోని సెక్షన్-13(1) (ఐఎ) క్రింద విడాకుల కోసం ఓ భర్త దరఖాస్తు చేసుకోగా అందుకు ప్రతిగా భర్త ఆరోపణలను తిరస్కరిస్తూ లిఖితపూర్వకంగా భార్య స్టేట్‌మెంటును సమర్పించింది. కేసు విచారణ సమయంలో తన భార్య ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆమె కాల్ డేటా రికార్డులను అందించుమని భర్త అభ్యర్థించాడు. అలాగే తన భార్య కాల్ డేటాలను తనకు అందించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అతడు కుటుంబ న్యాయస్థానంలో దరఖాస్తు చేశాడు. అయితే అతని పిటీషన్‌ను కుటుంబ న్యాయస్థానం తిరస్కరించడంతో హైకోర్టును ఆశ్రయించగా అస్పష్టమైన అనుమానాలతో ఓ వ్యక్తి గోప్యత హక్కును ఉల్లంఘించడాన్ని సమర్థించలేమని ధర్మాసనం నొక్కి చెప్పింది. రాజ్యాంగంలోను ఆర్టికల్-21 ప్రకారం గోప్యత హక్కు ప్రాథమిక హక్కు అని పునరుద్ఘాటించడానికి ధర్మాసనం కె.ఎస్.పుట్ట స్వామి, పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్, మినిస్టర్ ఎక్స్ ఎదిరి హాస్పిటల్ జడ్ కేసుల్లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను ఉదహరించింది. తన భార్య కాల్ డేటా రికార్డు కోసం పిటీషనర్ చేసిన అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరిస్తూ భార్య ఫోన్ లేదా బ్యాంకు ఖాతా లేదా పాస్‌వర్డ్ కావాలని భర్త బలవంతం చేయడం గోప్యత ఉల్లంఘనేనని గృహ హింస క్రింద చర్యలు గైకొనవచ్చని ఛత్తీస్‌ఘడ్ హైకోర్టు తీర్పును వెలువరించింది. (చంద్రకాంత్ మహిళాంగే ఎదిరి నాగేశ్వరి గహ్నే డబ్ల్యుపి నెం.227, 612/2025.)

## సీఎం దృష్టికి రాజంపేట నియోజకవర్గ సమస్యలు

రాజంపేట, సెప్టెంబర్2 ప్రభాతవా ర్త

రాజంపేట నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి రాజంపేటకు విచ్చేసిన సీఎంను హెలిపాడ్ దగ్గర సాదర స్వాగతం పలికినట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో పలు సమస్యలు పలు అభివృద్ధి విషయాల గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు మేడా విజయ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సీఎం సారుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

## వైవీయూ భవనాలకు మంత్రి శంకుస్థాపన



పెండ్లిమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:

వైవీయూ అకాడమిక్ బిల్డింగ్, ఆడిటోరియం, వెయిటింగ్ రూం రిస్ట్ రూం నిర్మాణాల శంకుస్థాపన శిలాఫలకాన్ని మానవ వనరుల అభివృద్ధి సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. భవన నిర్మాణాలు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, కమలలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రొద్దుటూరు వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ జయరామిరెడ్డి, పీఎం ఉష విశ్వవిద్యాలయ సమన్వయకర్త డా.తుమ్మల చంద్రశేఖర్, పాలకమండలి సభ్యులు, ప్రొఫెసర్ చంద్రమతి శంకర్, మాదక్క, డీన్‌లు, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అకాడమిక్ కన్సల్టెంట్లు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.13 లక్షలు ధర పలికిన గణేష్ లడ్డూ

గాలివీడు, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని పావని సర్కిల్ గణేష్ లడ్డూ ధర అత్యధికంగా రూ.1,13,000 ధర పలికింది. మంగళవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో 36 కేజీల లడ్డూను మంత్రి రమేష్, తంగాల వెంకటేశ్వర్లు (బుట్టు), వీరారెడ్డి, రాజ్‌కుమార్, ఆదినారాయణ, చక్కా సురేష్, నరేష్, కరుణాకర్‌రెడ్డి, రామాంజులు మిత్ర బృందం దక్కించుకున్నారు. వారం రోజుల పాటు పూజలందుకున్న లంబోదరుడు డప్పు వాయిద్యాలు మధ్య బాణసంచా, కళాకారుల నృత్యాలతో గ్రామోత్సవం నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.



## ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

రామసముద్రం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని గుండ్లపల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుండ్ల పల్లె రామకృష్ణా రెడ్డి ని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఊలపాడు గ్రామంలో టిడిపి నాయకులు బాణాసంచాలు కాలుస్తూ డప్పులు వాయిద్యాలతో స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి పూలహారాలు వేసి స్వాగతించారు.ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. నూతనంగా మంజూరైనా ఆర్య వైశ్య కమ్యూనిటీ భవనం పనులను పరిశీలించారు. మండలంలోని పలు పంచాయతీలు అరికల, మూగవాడి, కాప్పల్లె, రామసముద్రం, ఆర్, నడింపల్లె, కమ్మ వారి పల్లె సి ఎం సహాయనిధి ద్వారా 9 మందికి 8.50 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే షాజాహాన్ బాషా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్,తిప్పన్న,పెద్ది రెడ్డి,ముని వెంకటస్వామి శివారెడ్డి, రూపేష్ రెడ్డి, మహేష్ రెడ్డి, రాజేష్ స్వామి,బద్రీనాథ్,మాజీ జడ్పిటీసీ శివశంకర్, నరసింహులు శెట్టి, హోటల్ నారాయణ స్వామి నాగభూషణం,జైకుమార్, మాలమహానాడు అధ్యక్షులు కిట్ట,పతి,అల్తాఫ్ బాషా,నాగరాజ,తదితరులు పాల్గొన్నారు.

